జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 29, మార్చి, 2026 11 పేజీలు

### తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని

## ఘనంగా జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు




గొల్లపెల్లి మర్చి 29ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవము ఘనంగా చేయడం జరిగినది తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరగంటి భార్గవరామ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982లో మార్చి 29వ తేదీ నాడు హైదరాబాదు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పార్టీని నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసినారు అద్భుతమైన ముహూర్తం బలముతో 2లో..

### బేగంపేటలో ఎఫ్ఎల్ఎన్ఏటీ

## పరీక్షల్లో గందరగోళం...



- నిరక్షరాస్యుల కోసం నిర్వహించిన పరీక్షలో పాల్గొన్న విద్యావంతులు
- చివరి నిమిషంలో పరీక్ష కేంద్రం ఎంపికపై అనుమానాలు
- అధికారులను తప్పుదారి పట్టించిన విధానం పై విచారణ

రామగిరి, మార్చి 29 (ప్రజాజ్యోతి) : పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెక్స్ పరీక్ష నిర్వహణలో బేగంపేట గ్రామంలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. జిల్లాస్థాయి కార్యాలయం నుంచి జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల ప్రకారం ఈ పరీక్షలు ప్రత్యేకంగా నిరక్షరాస్య మహిళలు లేదా 9వ తరగతి లోపు చదివిన వారికి మాత్రమే నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ నిబంధనలను పూర్తిగా విస్మరించి, పదవ తరగతి నుంచి పీజీ వరకు చదివిన మహిళలను కూడా పరీక్షలకు అనుమతించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ విడుదల చేసిన ఆఫీస్ ఆర్డర్ ప్రకారం 29-03-2026న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు నిర్వహించాలని, సంబంధిత మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఈ నెల 27న స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, అర్హుల ఎంపికలో 28న యూడైస్ నెంబర్ తో సహా రిజిస్ట్రేషన్ చేసి, ప్రమాణాలు పాటించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, బేగంపేటలో మాత్రం ఈ నియమాలు అమలుకాలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు, గ్రామంలో నిజంగా.. 2లో..

## లండన్ లోని మిల్టన్ క్వీన్ ప్రదేశంలో.. ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



వేములవాడ,మార్చ్,29:ప్రజాజ్యోతి. లండన్ లోని మిల్టన్ క్విన్ ప్రదేశంలో ఘనంగా నిర్వహిం చుకున్న శ్రీరామ నవమి వేడు కలు ఇతర నగరాలలో కూడా శ్రీరామ నవమి వేడుకలు ఘనం గా జరిగాయి. ఇంతకుమునుపు మరెప్పుడూ లేని రీతిలో ప్రవాస భారతీయు లు, ఎన్నారైలు ఒక మహత్ కార్యాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు - శ్రీరామ కళ్యాణం వేడుక కార్యక్రమానికి పట్టం కట్టారు. వందలాది భక్తులు, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ శ్రీరామ నవమి వేడు కలలో ఎంతో ఉత్సంగా, ఆనం దంగా పాల్గొన్నారు. శ్రీరామ నవమి వేడుకలు ప్రవాస భారతీయుల ఆధ్వర్యంలో చాలా ఘనంగా, సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. లండన్ పరిసర ప్రాంతా లలోని ప్రధాన హిందూ దేవాలయాలలో శ్రీరామ కోటిరాసేకార్యక్రమాలు,ఆధ్యాత్మిక ప్రవచనాలు, చిన్నపిల్లలకోసం సాంస్కృతికకార్యకలాపాలునిర్వహించారులండన్‌లోని తెలుగువారు, ఇతర ప్రవాస భారతీయులు కుటుంబ సమేతంగా సాంప్రదాయ దుస్తు లలో పాల్గొన్నారు సీతారాముల కల్యాణం, ప్రత్యేకపూజలు,భజన కార్యక్రమాలు నిర్వహించారుఈ కార్యక్రమంలో వేములవాడ కు చెందిన పంజాల. హిమయ. ప్రవీణ్. ఎన్నారైలు పాల్గొని యూకే లోనే కాకుండా ప్రపంచం నలుమూలల శ్రీరామ నవమి కార్యక్రమాన్ని విస్తరించాలని కోరా రు.ఈకార్యక్రమానికిఆహ్వానించిన సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందించారు.

### ప్రజా అవసరాలను

## పక్కన పెడితే సహించబోం..

- వ్యక్తిగత ప్రయోగాలకు నిధులను మళ్ళీస్తున్నారని ఆరోపణలు
- 30 అడుగుల రోడ్డును 12 ఫీట్లకే పరిమితం చేయడం పై తీవ్ర విమర్శలు
- ప్రజా పనుల ప్రాధాన్యతలను మారుస్తున్నారని ఆగ్రహం



రామగిరి, మార్చి 29 (ప్రజాజ్యోతి) : కల్వచర్ల గ్రామంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులపై కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రెండ్ల కృష్ణమూర్తి తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు విడుదల చేసిన నిధులు గ్రామ ప్రజల అసలు అవసరాలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం కల్వచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిధులు ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా కొందరి వ్యక్తిగత ప్రయోజనాల దిశగా మళ్లుతున్నాయని ఆరోపించారు. 2లో..

## చెరువులో మునిగి ఇద్దరు గొర్ల కాపర్లు మృతి

- గొర్రెలకు స్నానం చేయిస్తూ ప్రమాదం..
- ధర్మారం గ్రామంలో విషాదం 2లో..





# బేగంపేటలో ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్షల్లో గందరగోళం...

**మొదటి తరువాయి**

అర్హులైన నిరక్షరాస్య మహిళలు చాలా ఉన్నప్పటికీ, పరీక్షలకు హాజరైన వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉన్నారని తెలుస్తోంది. దీంతో అసలు లక్ష్యాన్ని పూర్తిగా తప్పుదారి పట్టించేలా ఈ ప్రక్రియ కొనసాగిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా పరీక్ష జరిగే కొద్ది నిమిషాల ముందు మాత్రమే కేంద్రాన్ని నిర్ణయించడంతో పరీక్ష నిర్వహణపై వారి పట్టింపుకు నిదర్శనంగా నిలుస్తుంది.

గ్రామంలోని పరీక్ష నిర్వహిస్తున్న పై ఒకరోజు ముందే మహిళలకు సమాచారం ఇవ్వకుండా, పుటాహుటిన అప్పటికప్పుడు పరీక్ష ను నిర్వహించడం వంటి అంశాలు పరిపాలన, పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా పరీక్ష నిర్వహణ బాధ్యతలు అంగన్వాడీ టీచర్‌కు అప్పగించాల్సి ఉండగా, ఆ స్థానంలో మహిళా సంఘాల వీవో ఇన్విజిలేటర్ గా వ్యవహరించడం పై వెనుక కారణాలు ఏమిటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అధికారులు ఇప్పటికే ఈ ఘటనపై దృష్టి సారించినట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించిన అధికారులు పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ అభివృద్ధి పథకాల అమలులో ఇలాంటి లోపాలు వెలుగులోకి రావడం ప్రభుత్వ పథకాల అసలు ఉద్దేశ్యం నీరుగారి పోయే ప్రమాదం పొంచి ఉందని పలువురు విద్యావేత్తలు, మేధావులు హెచ్చరిస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవన్ని

# ఘనంగా జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు

**మొదటి తరువాయి**

తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికీ 44 సంవత్సరాలు అవుతున్న పార్టీ ప్రతిష్టమైన కార్యకర్తలతో తెలంగాణలో బలంగా ఉన్న పార్టీ స్థిరంగా ఉన్న కార్యకర్తలు ఒక తెలుగుదేశం పార్టీకే ఉన్నారు ఈనాడు తెలంగాణలో అధికారంలో లేకపోయినా ప్రతి గ్రామ గ్రామస్థాయిలో తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అలాగే ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన వెంటనే తెలంగాణలో పోలీస్ పటేల్ మరియు పట్వారి వ్యవస్థలు వలన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలను తీవ్రమైన హింసలకు గురి చేస్తున్నది స్వయంగా చూసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పట్టి వారి వ్యవస్థలను కూకటి వేళ్ళతో పెకిలించినాడు బీసీ ఎస్సీ ఎస్టీలకు స్వేచ్ఛ కల్పించినాడు ఆ వర్గాల వారికి రాజకీయంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు అండ దండలు అందిస్తూ ముందుకు పోయేలా తన శక్తిని సామాన్య జనానికి అందించిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశీస్సులతో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా గెలిపించి వారిని మంత్రులుగా చేసినారు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీ రామారావు పాలన శ్రీరామచంద్రుని పరిపాలనల అద్భుతమైన పరిపాలనందించినాడు అవినీతి రహితమైన రాష్ట్ర రాష్ట్రముగా తీర్చిదినాడు అందులో ముఖ్యంగా తెలంగాణలో అద్భుతమైన పరిపాలన అందించి రాజకీయాలకు దూరంగా ఉన్న వర్గాల వారిని ప్రోత్సహించి బీసీ రిజర్వేషన్లు మహిళా రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా జెడ్పిటిసిలుగా జెడ్పీ చైర్మన్లా గా గెలిపించి బడుగు బలహీన దళిత వర్గాల సత్తా ఏంటిదో నిరూపించిన వ్యక్తి ఎన్టీ రామారావు ఆశీస్సులతో ఈనాడు తెలంగాణలో అన్ని పార్టీలలో ఎన్టి రామారావు అనే పరిశ్రమ నుండి తయారైన నాయకులే ముఖ్యమంత్రిగా మంత్రులుగా వెలుగొందుతున్నారు ఎన్టీ రామారావు ఆశీర్వాద బలం వల్ల మేము క్రియ శీల కార్యకర్తలుగా వెలుగొందుతున్నాం ఆనాడు ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయిన వెంటనే పేద ప్రజలకు రెండు రూపాయలకు బియ్యం అందించినాడు సగం ధరలకే జనతా వస్త్రాలు అందించి ఆడపడుచులకు అన్నగా అండగా ఉన్నాడు ప్రతి గ్రామానికి తారు రోడ్డు స్కూలు సురక్షితమైన మంచినీరు ప్రజల వద్దకే పరిపాలన అందించిన మహానుభావుడు ఎన్టీఆర్ సామాన్య ప్రజలకు అందుబాటులో మండలాలు ఏర్పాటు చేసి ఆ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం ఎండిఓ కార్యాలయాలు గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించి ప్రజలకు అద్భుతమైన పరిపాలన అందించిన మహానుభావుడు ఎన్టీఆర్ వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు నారా చంద్రబాబునాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐటి విప్లవాన్ని సృష్టించినాడు ఈనాడు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా వెలుగొందుతున్నారు అంటే అది చంద్రబాబు గారి కృషి ఫలితమే ఆయన ముందుచూపు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఒక వరం లాంటిది చంద్రబాబునాయుడు గారు అంతర్జాతీయ స్థాయిలో ఎయిర్పోర్టు నిర్మాణం చేసినారు అలాగే హైదరాబాదు చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు జినో వ్యాలీ సృష్టికర్త హైదరాబాదులో రోడ్ల విస్తీర్ణం హైదరాబాదును ఇండియాకి రోడ్ మోడల్ గా తీర్చిదిద్దినాడు హైదరాబాదును అద్భుత నగరముగా వెలుగొందుతుందంటే అది ఆయన తపన ఈనాడు హైదరాబాదు గ్రీన్ సిటీగా ముందుకు దూసుకుపోతుంది ప్రపంచంలోని అన్ని పరిశ్రమలు హైదరాబాదు మణిహారంగా నిలుస్తున్నాయి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అద్భుతమైన పరిశ్రమలు ఎంతో అందమైన హైదరాబాదును అందించింది చంద్రబాబు నాయుడు గారు మాత్రమే ఆ తరువాత నారా లోకేష్ గారు ఆంధ్రప్రదేశ్ ఐటి మినిస్టర్ గా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాడు వారి కృషి ఫలితంగానే విశాఖపట్నంలో గూగుల్ సెంటర్ మెయిన్ బ్రాంచ్ తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ గారిదే త్వరలో నారా లోకేష్ గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అద్భుతమైన తేజస్సుతో ఏపీని ప్రపంచంలోనే అఖండమైన రాష్ట్రముగా తీర్చిదిద్దడానికి విశేషమైన కృషి చేస్తారు అందులో విజయుడు అవుతాడు నారా లోకేష్ అద్భుతమైన మేధస్సు పనిచేస్తున్నాడు ఆయన విజయతీరాలను అందుకొని చరిత్రలో నిలిచిపోయే వ్యక్తిగా ...

## మచ్చు పేట గ్రామంలో బెంబేలు ఎత్తిస్తున్న కోతులు..

**ముత్తారం మార్చి 29 (ప్రజా జ్యోతి)**

మండలంలోని మచ్చుపేట గ్రామంలో కోతుల బెడద నుంచి గ్రామాన్ని రక్షించేందుకు గ్రామ ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ ఎలుగుబంటి వేషధారణలో కోతులను గ్రామం నుండి పారిపోయే విధంగా తెలుగు బంటు వేషధారణతో కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో కోతుల సమస్య పెరగడంతో వినూత్న ఆలోచనకి శ్రీకరం చుట్టారు ఎలుగుబంటి వేషం వేసుకొని గ్రామంలో తిరుగుతూ కోతులను పరిగెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడద వలన గ్రామ ప్రజలు, వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఈ విధంగా చేయటం వలన కోతుల బెడద నుండి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలియజేశారు. ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ గారు చేసిన ఈ వినూత్న ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మడ్డి పెద్ద రాజయ్య, కందుకూరి ప్రభాకర్, అలిశెట్టి మధుకర్, తొడేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా అవసరాలను

# పక్కన పెడితే సహించబోం..

**మొదటి తరువాయి**

గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలను పక్కనబెట్టి, ముఖ్యమైన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కల్వచర్ల నుంచి నవాబ్‌పేట్ వరకు ఉన్న 20--30 అడుగుల వెడల్పు రహదారిని గ్రీన్ ఫీల్డ్ రహదారితో అనుసంధానం చేసి అభివృద్ధి చేయాలని ముందుగా ప్రతిపాదించామని, దానికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆ రహదారిని కేవలం 12 ఫీట్ వెడల్పుతో నిర్మించేందుకు ప్రయత్నించడం గ్రామ భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయమని ఆయన తీవ్రంగా విమర్శించారు. గ్రామ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఈ రహదారి భవిష్యత్తులో కీలకంగా మారే అవకాశం ఉందని, అందుకే దీన్ని విస్తృతంగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ దీనిని తాత్కాలికంగా చిన్న పరిమాణంలో నిర్మించడం వల్ల రేపటి రోజుల్లో మరింతగా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదే సమయంలో గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇప్పటికీ రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర పనులపై దృష్టి పెట్టడం సరైన విధానం కాదన్నారు. నిజంగా అభివృద్ధి చేయాలంటే ముందుగా అత్యవసర అవసరాలను గుర్తించి, వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇంకా కొందరు వ్యక్తులు మంత్రి శ్రీధర్ బాబు పేరును వాడుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటూ ఆయనను బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా జరిగే ఏ చర్యనైనా తాము సహించబోమన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను పక్కనబెట్టి తీసుకునే నిర్ణయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని రెండ్ల కృష్ణమూర్తి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, ఒర్రె సదయ్య వార్డు సభ్యులు గోనె రాము, కాటా రాజేందర్, వేముల వెంకటేశ్వర్లు, అనవేన మొగిలి, బూడిద రాజేందర్, రోడ్డ సంపత్ యూత్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల మల్లేష్ గౌడ్, సురం లక్ష్మణ్, పడాల ప్రసాద్ పాల్గొన్నారు.

# చెరువులో మునిగి ఇద్దరు గొర్ల కాపర్లు మృతి

**- గొర్రెలకు స్నానం చేయిస్తూ ప్రమాదం..**

**- ధర్మారం గ్రామంలో విషాదం**

**కొనరావుపేట, మార్చి. 29(ప్రజాజ్యోతి)**

చెరువులో పడి ఇద్దరు గొర్ల కాపర్లు మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ధర్మారం గ్రామానికి చెందిన ముడికే లక్ష్మీరాజశీ, (58)కుమ్మం మొండయ్య,(50) ఇద్దరూ గొర్ల కాపర్లు తమ గొర్రెల మందతో కలిసి ఉదయం గ్రామ శివారులోని చెరువు వద్దకు వెళ్లారు గొర్రెలకు నీరు త్రాగించే క్రమంలో మూడు గొర్రెలు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్ళగా వాటిని కాపాడే క్రమంలో ఇద్దరు గొర్ల కాపరులు అదుపుతప్పి నీట మునిగి లోతట్టు ప్రాంతానికి వెళ్ళగా ఈతగాళ్ల సహాయంతో చెరువులో గాలించగా మృతదేహాలు లభ్యమయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం గొర్రెలు తీసుకుని వెళ్లినవారు ఇద్దరు మధ్యాహ్నం వరకు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెంది చెరువు వద్దకు వెళ్లి చూడగా అక్కడ గొర్రెలు మాత్రమే కనిపించయి. విషయంపై వెంటనే పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు. సమాచారం అందుకున్న కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు గొర్ల కాపరుల మృతదేహాలు లభ్యం కావడంతో ధర్మారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఒకేసారి ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు గ్రామంలో మిన్నంటాయి.



# గడ్డివానిపల్లిలో గాలికుంటు టీకాల పంపిణీ

**ఇల్లందకుంట, మార్చి 29(ప్రజాజ్యోతి):**
మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో ఆదివారం జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గాలికుంటు వంటి అంటువ్యాధుల నివారణకు టీకాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 145కు పైగా పశువులకు ఉచితంగా టీకాలు అందించారు. పాడి రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతు న్నాయని ఆయన పేర్కొన్నారు.



కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు వినీత, శ్రీలత, కృష్ణ, పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు, జేవో రవీందర్, ఎల్ఎస్ఏలు కనకయ్య, ప్రేమ్ కుమార్, గోపాల మిత్రులు కోడం శ్రీనివాస్, తిరుపతి, మహేందర్, సాయి తేజతో పాటు గ్రామంలోని పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం



**వేములవాడ,మార్చ్,29:ప్రజాజ్యోతి**
ఈరోజు చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి మరియు రుద్రంగి మండలాలు కలిపి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ - 2026 సందర్భంగా 24 గంటల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీ రెడ్డబోయిన గోపి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల, సిద్ధాంతపరమైన పార్టీ అని తెలిపారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి ప్రత్యేకత దాని బలమైన సిద్ధాంతాలు, దేశభక్తి భావన, మరియు సేవా దృక్పథం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేయాలని సూచించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం---సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలి అన్న భావన---ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని అన్నారు. అదే భావంతో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణే పార్టీ బలమని, ఒక కార్యకర్త తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ మరియు దేశ ప్రయోజనాలను ముందుంచాలని తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తేనే బిజెపి మరింత బలపడుతుందని అన్నారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని కోరారు. మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు క్రమబద్ధమైన వ్యవస్థను నిర్మించి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘన విజయాలు సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి వక్తలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ మరియు లింగంపల్లి శంకర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ మరియు బిజెపి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కౌడిపల్లి గోపాల్ రెడ్డి హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు ఈ సమావేశం విజయవంతం కావడానికి కృషి చేసిన మండల నాయకులు, నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. పాల్గొన్న ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు మరుత సత్తయ్య బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యడపు వెంకటేష్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు రాకేష్ పటేల్ చందుర్తి మండల అధ్యక్షులు మొకేలే విజయేందర్ మరియు రుద్రంగి మండల అధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్ మరియు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# గ్రామంలో పిల్లలకు వాలీబాల్ కిట్ పంపిణీ




**ధర్మారం, మార్చి29(ప్రజా జ్యోతి న్యూస్):** న్యూ కొత్తపల్లి గ్రామంలోని పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో ఈరోజు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆగిడి సతీష్ పాల్గొని,గ్రామ యువత క్రీడల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, యువకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట మార్చి 29 (ప్రజాజ్యోతి):**
గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం రోజున సీఎం సహాయ నిధి చెక్కులను పదిమంది లబ్ధిదారులకు 323500 రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజం, ఎల్కరాజు, వంగ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, ఎండి ఏదిల్, ఎలుక మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేసిన బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు

**తిమ్మాపురం మార్చి 29( ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో బండి పోషయ్య, కిన్నెర రాజయ్య, ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా విషయం తెలుసుకున బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు



రావుల రమేష్ బాధిత కుటుంబాలకు క్వింటాల్ బియ్యం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నీలం ఓదెలు, మాజీ సర్పంచ్ రెడ్డి తిరుపతి రెడ్డి త్రివేణి, మాజీ ఉప సర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు,కిన్నెర భూమయ్య,,అశోద రాములు,నీలం భాస్కర్,సదిరే రమేష్,తోడేంగ రమేష్, సోషల్ మీడియా ఎర్రల చందు,నాగపూరి మహేష్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# విద్యాసేవకు గౌరవం.. గుడిమిల్ల బలరాంకు ఉగాది జాతీయ నంది అవార్డు

**జమ్మికుంట, మార్చి29 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో విద్యారంగంలో 28 ఏళ్లుగా సేవలందిస్తూ, వినూత్న పద్ధతులతో బోధన చేస్తూన్నా జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న గుడిమిల్ల బలరాం 'ఉగాది జాతీయ నంది అవార్డు'ను అందుకున్నారు.. ఈ



అవార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా. వంగల శాంతి కృష్ణ ఆచార్యులు, హాస్యనటుడు నంద, నటి గుంటుక రాధిక, న్యాయవాది ఏ. కిరణ్ కుమార్, జాతీయ చైర్మన్ పోలోజు రాజకుమార్ ఆచార్యుల చేతుల మీదుగా అందజేశారు. అవార్డు అందుకున్న గుడిమిల్ల బలరాం, తెలుగు వెలుగు సాహితీ వేదిక నిర్వాహకులకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## హైనా దాడిలో లేగ దూడ మృతి



**చిగురుమామిడి/మార్చి29(ప్రజా జ్యోతి)**

చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పెనుకుల శ్రీనివాస్ అనే రైతు తన పశువులను వ్యవసాయ పొలం వద్ద కట్టివేయగా, ఆదివారం ఉదయం వెళ్లి చూడగా గుర్తుతెలియని జంతువు దాడితో లేగ దూడ తీవ్ర గాయాలతో మరణించి కనిపించింది. సమాచారం తెలుసుకున్న అటవీ సెక్షన్ అధికారి శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, హైనా దాడిలో లేగ దూడ మృతి చెందినట్లు నిర్ధారించారు. నష్టపోయిన రైతును ఆదుకోవాలని సర్పంచ్ అకవరం భవాని శివప్రసాద్ అధికారులను కోరారు. వీరి వెంట ఉపసర్పంచ్ విజయ లక్ష్మి, రైతు పెనుకుల శ్రీనివాస్ ఉన్నారు.

## మహిళలకు అక్షరాస్యత పరీక్షలు



**మంథని, మార్చి 29 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల గ్రామంలో మమహిళలకు అక్షరాస్యత కార్యక్రమం యూఎల్ఎల్ ఏఎస్ లో భాగంగ కన్నాల జెడ్పిహెచ్ఎస్ లో గ్రామంలోని మహిళలకు పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ మహిళ గ్రూపు సభ్యులు అందరూ చదువుకొని సంతకం వచ్చే విధంగా అక్షరాలు నేర్చుకోవాలన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యత వివరించి ప్రతి మహిళ గ్రూపు సభ్యురాలు చదువు నేర్చుకోవాలని గ్రామ సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యురాలు రజిత, సీఏ కోమలత, మహిళ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు పంపిణీ



**ఎల్లారెడ్డిపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం పదిరా గ్రామంలో సామాజిక కార్యకర్త కుంభాల సుధాకర్ రెడ్డి తన తండ్రి కుంభాల లింగారెడ్డి స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో బహుమతులు పంపిణీ చేశారు పదిరా అగ్రహారం జట్టు ఒకరు తేడాతో గెలుపొందగా నిర్వాహకులు సుధాకర్ రెడ్డి అగ్రహారం గట్టుకు మొదటి బహుమతిగా 20వేల రూపాయలు రెండో బహుమతిగా పదివేల రూపాయలు కప్పును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణరావు గ్రామ సర్పంచి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాలకవర్గం పాల్గొన్నారు

## అందరి మనసు గెలుచు కోవడమే ఇప్పపూల అజయ్ వ్యక్తిత్వం

**వేములవాడ,మార్చ్,29:ప్రజాజ్యోతి.**

ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే ఏకైక నాయకుడు ఇప్పపూల మమత- అజయ్విభిన్న సేవలు చేస్తూ ఎన్నోసార్లు ప్రజల ప్రశంసలు పొందారు

వచ్చేటప్పుడు ఏమి తీసుకొని రాలేదు పోయేటప్పుడు ఏమి తీసుకొనిపోయేది లేదు అంటు మనం మరణించిన మనం చేసిన మంచి ఎప్పటికీ జనంలో ఉంటుంది అనే నాయకుడు ఇప్పపూల మమత- అజయ్ ప్రజల సంక్షేమమే నా సంక్షేమం అంటూ మన భారతదేశంలో విభిన్న మతాలు, సంస్కృతులు, కులాలు హెచ్చు తగ్గులు ఎన్ని ఉన్నా జన సమూహంలో ఉన్న ప్రజలందరిని సమాన దృష్టితో కుల మత విభేదాలు చూడకుండా 22వ వార్డు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతూ ఇప్పపూల మమత- అజయ్ మంచిపేరుసంపాదించుకున్నారు మొన్నటికి మొన్న వార్డులోని ప్రజలను వీధి కుక్కలు దాడి చేయడంతో అప్పటికప్పుడు స్పందించి వారిని దగ్గరుండి హాస్పిటల్ లో చేర్చి వారి కి వైద్యం చేయించడంతోపాటు వారికి మనోధైర్యం నింపారు మళ్లీ కుక్కల బెడద లేకుండా దగ్గరుండి వాటిని పట్టించి అడవిలో వదిలేశారు. ఈరోజు ఒక మైనార్టీ తల్లి ఇంటికి కూరగాయలు తీసుకెళ్తూ ఆ బరువు మోయలేక గద్ద పై కూర్చుండడం చూసి అటువైపు వెళుతున్న ఇప్పపూల మమత- అజయ్ చూసి ఒక కొడుకు లాగా తన బండిపై తీసుకువెళ్లి ఇంటి వద్ద దించాడు ఇలా ఇప్పపూల మమత - అజయ్ చేసిన సేవలు ఇలా ఎన్నోఉన్నాయిఅందుకేనేమో 22వ వార్డు ప్రజలు వరుసగా మూడుసార్లు గెలిపించుకున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజా క్షేమం కోసం ఇప్పపూల మమత- అజయ్ కృషి చేస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి నాయకుడు మరిన్ని గొప్ప



పదవులు పొంది ప్రజల సంక్షేమం కోసం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

## చిరుతల రామాయణ కళాకారులకు ఉగాది పురస్కారాలు

**ఇల్లందకుంట మార్చి 29 (ప్రజాజ్యోతి):**

ప్రాచీన జానపద కళలను కాపాడుతున్న కళాకారులకు గౌరవం దక్కింది. ఇల్లందకుంట మండలం లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన చిరుతల రామాయణ కళాకారులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.

కరీంనగర్ ఫిలిం భవన్లో ఆదివారం నిర్వహించిన తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ--సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా ఎనిమిది మంది కళాకారులకు ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారాలు అందజేశారు. చిరుతల రామాయణం అనే ప్రాచీన జానపద కళను సంవత్సరాలుగా ప్రజల్లో ప్రదర్శిస్తూ సంరక్షిస్తున్నందుకు ఈ అవార్డులు అందించారు.



పురస్కార గ్రహీతల్లో మండల అధ్యక్షుడు కోడూరి రవీందర్తో పాటు ఒద్దరపు ప్రవీణ్, కోడూరి బిక్షపతి, వడ్లూరి ఓంకార్ చారి, సంపత్ దేవేందర్ రెడ్డి, రాంపీస తిరుపతి, రాంపీస శ్రీనివాస్, బర్కతుల్ల ఉన్నారు.

ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ తమ కళకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. అవార్డులు అందజేసిన తెలుగు వెలుగు సాహితీ వేదిక యాదగిరి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ ప్రాచీన కళను పరిరక్షిస్తూ, కొత్త తరాలకు అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

## అంగరంగ వైభవంగా ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ వార్షిక వేడుకలు

**వీణవంక, మార్చి 29, ( ప్రజాజ్యోతి )**

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో ఉన్న ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 23వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఎస్సై ఆవుల తిరుపతి, ఉపసర్పంచ్ ఫసివుద్దీన్, ట్రినిటీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ జాన్ థామస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించారు.

ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ, విద్యా రంగంలో మార్పులు తీసుకువచ్చి అనేకమంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చిన ఘనత ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ యాజమాన్యానిదని అన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అందించి వారి భవిష్యత్కు బంగారు బాటలు వేసిన ఉపాధ్యాయుల సేవలను



ప్రశంసించారు. ఇప్పటి వరకు 23 సంవత్సరాలుగా ఎలాంటి వివాదాలు లేకుండా స్కూల్ను విజయవంతంగా నడిపిస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రిన్సిపాల్ మనోజ్ సేవలను కొనియాడారు. మండలంలో ఎన్నో పాఠశాలలు ఉన్నప్పటికీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలదొక్కుకున్న విద్యాసంస్థగా ఆల్ఫ్రెడ్ నోబెల్ హై స్కూల్ గుర్తింపు పొందిందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**చొప్పదండి, మార్చి 29 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం నూతన అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి, అనుమల్ల సత్యం ల తో పాటు కార్యవర్గ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా వల్లాల జగన్, కోశాధికారిగా దండె సత్యానందం, యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా గుండేటి వెంకటరమణ, కోశాదికారిగా పొరండ్ల నితీష్, మిగతా కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు.అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి అక్షయపాత్ర, పద్మశాలి కులం కమిటి హాల్, పద్మశాలి కుబుంబ సభ్యులను కలుపుకొని పాలనను కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమానికి పెద్దపెల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం, కరీంనగర్ కార్యవర్గం నగరపాలిక కౌన్సిలర్ వాసాల రమేష్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు వల్లాల క్రిష్ణహరి ,ఎలిగేటి తిరుపతి, గౌరవ అధ్యక్షులు దండె రాజయ్య, ఎన్నం మునిందర్, దూస రాము, బోగ హరికిషన్,వల్లాల నగేష్, మంచికట్ల విఠల్,మల్లేశం, మారం పెల్లి నాగభూషణం, దండె లింగన్న, సిరిపురం ఆనందం, పట్టణ, యువజన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఎలక్షన్ అధికారులు కళ్యాణదపు శంకరయ్య,దూస లక్ష్మి నర్సయ్య, ఉడుత శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆవాస విద్యాలయ వార్షికోత్సవం

**- నాణ్యమైన విద్య, క్రమశిక్షణకు మారుపేరు పాఠశాల**

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**

**జమ్మికుంట, మార్చి29 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేషవపూర్ లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో 44వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... గత 44 సంవత్సరాలుగా శ్రీ విద్యారణ్య ఆవాస పాఠశాల నాణ్యమైన విద్యకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తూ ఎంతోమంది విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా వివిధ ప్రైవేట్ కంపెనీలలో స్థిరపడడానికి విద్యను అందించిన విద్యా సంస్థ అని పేర్కొన్నారు.. ప్రస్తుతం అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం తిరుగుతున్న గ్రామంలో కూడా విద్యార్థులకు అర్హత పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకే అడ్మిషన్ కల్పించే ఏకైక విద్యాసంస్థగా ఆవాస విద్యాలయం నిలుస్తుందని స్పష్టం చేశారు.. రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి జమ్మికుంటలో ఆవాస విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్నారు అంటే ఆవాస విద్యాలయం విద్యార్థులకు అందించే మెరుగైన విద్య క్రమశిక్షణ పౌష్టిక ఆహారమే దీనికి నిదర్శనం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, పెద్దలను గౌరవించే విలువలను బోధించి ఇదే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి వారికి బంగారు భవిష్యత్తును అందిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు, కరాటే వంటి శిక్షణ కు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. అనంతరం చైర్మన్ ప్రశాంత్ కుమార్ ని పాఠశాల ఆచార్యులు విద్యార్థులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక-అనిల్, ప్రధానాచార్యులు, ఆచార్యులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, మార్చి29 ( ప్రజాజ్యోతి ):**

దళిత ఎమ్మెల్యేల పట్ల సభ్య సమాజం పట్ల కౌశిక్ రెడ్డి నోరుజారడం పరిపాటి అయ్యిందని,ఇంకోసారి ఇలాంటి చిల్లర చేష్టలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఆదివారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దళితుల పట్ల కౌశిక్ రెడ్డి మొదటి నుండి చిన్న చూపు చూస్తున్నాడని,పార్టీలతో సంబంధం లేకుండా అందరూ గౌరవించే నాయకుడు కడియం శ్రీహరి అని,కేసీఆర్ తో సమానమైన రాజకీయ అనుభవం కలిగిన శాసన సభ్యుని పట్ల వీధి రౌడీలాగా వ్యవహరించడం సిగ్గు చేటని వెంటనే అతని శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెనకాడమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ సమ్మన్న,నియోజకవర్గ సీనియర్ నాయకులు సందమల్ల నరేష్,సందమల్ల బాబు,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్యాల రేవంత్,జనరల్ సెక్రెటరీ కందుల సందీప్,మండల వైస్ ప్రెసిడెంట్ సందీప్,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నాగమణి,కోయల్ కార్ సమన్ కె ఆర్ గౌడ్ రవితేజ,తిరుమల్,అజిత్,కొండ్ర అనిల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 30 పడకల ఆసుపత్రి కాగితాలకే పరిమితమా ?

**మండల ప్రజల ఆవేదన.... రోజు 150 మంది ఆస్పత్రికి రాక...**

**రోగుల రద్దీ....సిబ్బంది కొరత.....మండల ఆసుపత్రి కష్టాలు....**




**ఎల్లారెడ్డిపేట మార్చ్ 29( ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిక అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ,ఆ నిర్ణయము ఇప్పటికీ కేవలము కాగితాలకి పరిమితమైందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఆసుపత్రి విస్తరణకు అవసరమైన భవనము, మౌలిక సదుపాయాలు ఏర్పాటు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రస్తుతము ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది .జిల్లా ఆసుపత్రి నుంచి డిప్యూటేషన్ పై వచ్చిన డాక్టర్లు సేవలందిస్తున్నారు. మొత్తం నలుగురు డాక్టర్లు పనిచేస్తుండగా అందులో ఒకరు పిల్లల వైద్య నిపుణులు ,ఒకరు జనరల్ మెడిసిన్, ఎండి ఇద్దరు, ఎంబీబీఎస్ డాక్టర్లు ఉన్నారు .వీరితో పాటు కేవలం ఒక స్టాఫ్ నర్స్ మరియు సుమారు 14 మంది సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారు.

రోజుకు సుమారు 100 నుండి 150 మంది రోగులు ఆసుపత్రికి వస్తుండగా, తగిన పడకలు లేకపోవడం వలన సరైన చికిత్స అందించడం కష్టంగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో రోగులను జిల్లా ఆస్పత్రికి తరలించాల్సి వస్తుంది. ఈ పరిస్థితిపై స్పందించిన డాక్టర్ మెడికల్ సూపరిండెంట్ రఘు మాట్లాడుతూ “30 పడకల ఆసుపత్రి అప్డేట్ చేసినప్పటికీ ,అవసరమైన సదుపాయాలను అందించలేకపోతున్నామని ప్రజల సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు .మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతూ, వెంటనే 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పూర్తి చేసే, అవసరమైన వైద్య సిబ్బంది పరికరాలను అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల ప్రాణాలకు సంబంధించి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చొప్పదండి మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**చొప్పదండి, మార్చి 29 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గాన్ని ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి చేర్మెన్ కొత్తూరి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, 14మంది కౌన్సిలర్ల ను శాలువాలతో సత్కరించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్,పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి చింటూ, ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్, లింగంపెల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొట్టే సునీత-అశోక్, చిల్ల అర్చన -శ్రవణ్, కనమళ్ళ రాజశేఖర్, వడ్లూరి అనూష -శ్యామ్, ఓలుగోత్తుల సురేష్ , గుర్రం రాజేందర్ రెడ్డి, సుజిత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి -తిరుపతి గౌడ్ , సంఘ సభ్యులు గాదం రాజమల్లయ్య, సముద్రాల అంజయ్య , కళ్లేపల్లి రత్నం, బిజిలి కనుకయ్య , సంభోజి రాజేశం, మాచర్ల శ్రీధర్, మాచర్ల దినాకర్, పెద్దెల్లి శేఖర్, మాజీ కౌన్సిలర్ కొత్తూరు మహేష్ ,మాజీ ప్రధాన కార్యదర్శి గోలిపెల్లి కార్తీక్ ,మాజీ అధ్యక్షులు వడ్లూరి నరేష్ , మాజీ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, సోమిడి అభిషేక్,అనంతుల నరేష్,చింతల అమరేందర్,కొత్తూరి ప్రేమ్ కుమార్, మాచర్ల రోహిత్, కొత్తూరి మహేందర్, మాచర్ల ప్రదీప్ , వడ్లూరి అఖిల్, కొత్తూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ గ్రామంలో హనుమాన్ శోభయాత్ర

**జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలు చేసిన భక్తులు**



**ధర్మారం,మార్చి29(ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మాల ధారణ ధరించిన భక్తులు ఆ యొక్క స్వామికి లోనై ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలోని వాడ వాడలా హనుమాన్ శోభాయాత్ర లో భక్తులు అందరూ పాల్గొని మంగళ హారతులు పట్టి,కొబ్బరికాయలు కొట్టి విజయవంతం చేశారు. హనుమాన్ భక్తులకు గ్రామంలో భక్తుల సౌకర్యార్థం కొరకు అన్నదాన కార్యక్రమం, మంచినీటి సౌకర్యం కల్పించారు.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ యొక్క దేవుని కృపకు లోనయ్యారు.

## ఆలయ విస్తరణ పనులలో బయట పడుచున్నపాములు.



**వేములవాడ,మార్చ్,29:ప్రజాజ్యోతి.**
వేములవాడ రాజన్న ఆలయంలో ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయి
పనుల సమయంలో తరచుగా నాగుపాములు బయటపడుతున్నాయి
ఈరోజు మళ్లీ సుమారు ఆరడుగుల నాగుపాము ప్రత్యక్షమైంది
ఆలయ భద్రతా సిబ్బంది వెంటనే స్నేక్ క్యాచర్‌కు సమాచారం అందించారు
సుమారు గంటసేపు ప్రయత్నాల తర్వాత పామును పట్టుకున్నారు
స్నేక్ క్యాచర్ జగదీష్ పామును సురక్షితంగా పట్టుకున్నాడు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 29 (ప్రజా జ్యోతి)**
కారువ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. మధునమ్మ లక్ష్మి. కూనారం గ్రామానికి చెందిన .కంజుల మధునయ్య. ఇదిలాపూర్ గ్రామానికి చెందిన.
అంబాల కుమారులు. ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .ఆదివారం రోజున పరామర్శించి. సంతాపం విలబుచ్చారు .ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వేణ.సదయ .వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు.సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి. మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య. మాజీ సర్పంచ్ లు .దొంకెన మొగిలి.మాదాసి సతీష్. తదితరులు ఉన్నారు.



# మహిళలకు 'ఉల్లాస్' పదవ తరగతి పరీక్షలు

**జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగారెడ్డి అభినందనలు**



**జగిత్యాల రూరల్, మార్చి 29(ప్రజాజ్యోతి):**
మహిళలు విద్యావంతులుగా ఎదిగి అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో తాటిపల్లి గ్రామంలో ఒక విశేష కార్యక్రమం జరిగింది. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల వేదికగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు 'ఉల్లాస్' పదవ తరగతి పరీక్షలను అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోలిశెట్టి గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పరీక్ష రాస్తున్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకోవాలనే తపన ఉంటే వయస్సు అడ్డంకి కాదని నిరూపించిన మహిళలు అందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళలు విద్యావంతులైనప్పుడే కుటుంబంతో పాటు సమాజం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంతటి మంచి కార్యక్రమానికి చొరవ చూపిన మహిళా సంఘాల కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

**పాల్గొన్న ముఖ్యులు**
ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ మాధురి,సీసీ రవీందర్,మహిళా సంఘం అధ్యక్షురాలు నర్సక్క, కార్యదర్శి సునీత, రాధసిబ్బంది: వీఓఏ హారిక, కారోబార్‌కిరణ్ రెడ్డివీరితో పాటు పెద్ద సంఖ్యలో మహిళా సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం గోపూజ సంరక్షణ కార్యక్రమంనకు ఆహ్వానం

**- హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో సైకిల్ మోటారు వాహనాల ర్యాలీ నిర్వహించి డి.జే ద్వారా గ్రామస్తులకు ఆహ్వానించిన స్వాములు**



**రాయికల్, మార్చి 29 (ప్రజా జ్యోతి)**
రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామంలో మంగళవారం రోజున హిందూ సమ్మేళనం వారి ఆధ్వర్యంలో ఆద్యాత్మిక మహోత్సవం, గోపుజా సంరక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమం గ్రామంలో ఉన్న శ్రీ రామాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు గ్రామంలోని పుర వీధుల గుండ డీజే ద్వార బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం భూపతి పూర్, కొత్తపేట, మూట పెల్లి, ఒడ్డె ర కాలని గ్రామాల్లో హనుమాన్ దీక్ష స్వాముల ను ఆయా గ్రామాల ప్రజల ను ఆహ్వానించి కార్యక్రమంలో అందరూ పాలు పంచుకొవలన్నారు. కార్యక్రమంలో మొదట గా సామూహిక భజన కార్యక్రమాలు తరువాత హాజరైన భక్తుల చే గోపూజ కార్యక్రమం సంరక్షణ తదుపరి శ్రీ హనుమాన్ చాలీచా పారాయణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అనుగ్రహ భాషణము శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి శ్రీ సత్యానంద ఆశ్రమం గారు, ముఖ్య వక్త శ్రీ గోల్కొండ నాగరాజు ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవహ జగిత్యాల హాజరవుతారని కావున రామాజీపేట్, వివిద గ్రామాల్లో ని ప్రజలు హనుమాన్ దీక్ష స్వాములు హిందు బంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మహిళలు మంగహారతులతో రావాలని, మంగళవారం గ్రామ ప్రజలు, భక్తులు అందరు వాకిట్లో అలుకు చల్లుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు అయిల్లేని రాజారెడ్డి ప్రధాన కార్యదర్శి జక్కుల గోనె గుర్రు మల్లారెడ్డి కోశాధికారి దుగియల రామపతిరావు ఖండ కార్యవహ వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, హనుమాన్ దీక్ష గురు స్వాములు ఇద్దశీ తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్ భంటు, అనుమల్ల సత్యనారాయణ, నవీన్, కుందురి రేవంత్, కమలాకర్, గుజ్జుల కిరణ్ రెడ్డి, ప్రవీణ్, నాగరాజు రాజేందర్, గణేష్, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## బైక్ డి ఒక్కరి మృతి

**గొల్లపెల్లి మర్చి 29 ప్రజాజ్యోతి**
మండలం లోని గుంజపడుగు గ్రామ శివారుణ ఆదివారం ఉదయం 4 :30 గంటలకు గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణశీ లస్మక్క మోతే పోసవ్వ మోటం కాంతమ్మలు వారి పనుల నిమిత్తం జగిత్యాల కు వెళ్తుండగా ఎదురుగా రంగదాముసీపల్లి గ్రామానికి చెందిన నర్రా పవన్ తండ్రి రాజిరెడ్డి అనునతడు తన ద్విచక్ర వాహనం టిఎస్ 16 ఇ ఏన్ 9552 ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి పురాణం లస్మక్క మరియు మోతే పోసవ్వకూ బైక్ తాకీయగా పురాణం లస్మక్క కు కాళ్లకు చేతులకు మరియు శరీర ఇతర చోట్ల బలమైన గాయాలైనాయి మరియు మోతే పోసవ్వకూ తలకు చేతులకు బలమైన రక్తగాయాలు అవ్వగా వెంటనే వీరిని ప్రభుత్వ ఆసుపత్రి జగిత్యాల నందు చికిత్స నిమిత్తం చేర్పించగా పురాణం లసమక్క ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ మరణించగా మోతే పోసవ్వ ను మెరుగైన చికిత్స గురించి ప్రైవేట్ ఆసుపత్రి జగిత్యాల నందు చేర్పించినారు



సంఘటన స్థలాన్ని పరిశీలించిన ధర్మపురి సిఐ ఏ రామ్ నర్సింహారెడ్డి సూచనల మేరకు మృతురాలి కొడుకు అయినా పురాణం సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ ఎం కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది
ఇట్టి సందర్భంగా ధర్మపురి సిఐ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాల్సిందిగా తెలియజేస్తూ మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు
వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించని యెడల వారి పైన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు

# రాయికల్‌లో చలివేంద్రం ప్రారంభం

**- ప్రయాణికులకు ఉపశమనం**

**రాయికల్, మార్చి 29 (ప్రజా జ్యోతి)**
రాయికల్ పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యగా, ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం రాయికల్ పాత బస్ స్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభించబడింది. ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉంచేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, బస్ స్టాండ్ వద్ద నీడ లేక ఇబ్బందులు పడుతున్న వారిని దృష్టిలో ఉంచుకుని షేడ్ నెట్ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కట్కం రవీందర్, కౌన్సిల్ సభ్యులు, కమీషనర్ కె. నాగరాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. ఫయాజ్, జవాన్ వినయ్,ఆటో యూనియన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఉల్లాస్ పథకానికి ఊపు వయోజన విద్యలో కొత్త దశ ప్రారంభం



**రాయికల్, మార్చి 29 (ప్రజా జ్యోతి)**
రాయికల్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారము ఉల్లాస్ పరీక్షను నిర్వహించినట్లు మెప్మా టిఎంసి శరణ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ...
దేశవ్యాప్తంగా వయోజనులకు విద్య అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2022లో ప్రారంభించిన "ఉల్లాస్ పథకం వేగంగా అమలవుతోందనీ, నిరక్షరాస్యత నిర్మూలనతో పాటు జీవన నైపుణ్యాలు, ఆర్థిక అవగాహన,డిజిటల్ విద్యను ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని, ఈ కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులకు చదువు, రాయడం, లెక్కించడం వంటి ప్రాథమిక విద్య అందిస్తున్నారనీ అన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ నిరక్షరాస్యులకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తరగతులు నిర్వహిస్తూ అక్షరాస్యతను పెంపొందిస్తున్నామని ,ప్రతి అభ్యాసికి పరీక్షల ద్వారా మూల్యాంకనం చేసి, ఉత్తీర్ణులకు ధ్రువపత్రాలు అందజేస్తున్నారనీ దానిలో భాగంగా ఈరోజు 160 మందికి పైగా ఉల్లాస్ పరీక్ష నిర్వహించామని,
తెలంగాణలో ఈ పథకం విస్తృతంగా అమలవుతూ లక్షలాది మందికి లబ్ధి చేకూరుతోందని, రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో అభ్యాస కేంద్రాలు ఏర్పాటు చేసి, విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని,
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషితో "ఉల్లాస్" పథకం దేశంలో అక్షరాస్యత శాతం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పైడిమడుగు రన్నర్ గా రామాజీపేట



**రాయికల్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో రామాజీపేట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నెల రోజుల నుండి జరుగుతుండగా ఇందులో 40 జట్లు పాల్గొని తుది సమరం పైడిమడుగు టీం, రామాజీపేట టీంకు ఆదివారం రోజు జరగగా తుది పోరులో పైడిమడుగు జట్టు విజేతగా నిలిచి 20వేల రూపాయల ప్రైజ్ మనీ సొంతం చేసుకుంది అలాగే రన్నర్ టీం గా రామాజీపేట జట్టు నిలిచి పదివేల ప్రైజ్ మనీ గెలుచుకోవడం జరిగింది. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధీర్ రావు పాల్గొనగా రామాజీపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు లు బహుమతి ప్రధానం చేశారు. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ కు ఆర్గనైజర్లుగా దుగ్యాల చరణ్ రావు, కంటే నవీన్, మారంపల్లి రాజశేఖర్, మొగిలిపేట వంశీ లు వ్యవహరించి టోర్నమెంటు ఆహ్లాద వాతావరణం లో నిర్వహించారు. నిర్వాహకులు రామాజీపేట స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ టోర్నమెంట్లో లో పాల్గొన్న అన్ని జట్లకు అభినందనలు తెలుపుతూ రాబోయే కాలంలో యువకులు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి ఆలోచనతో ఇట్టి టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దొంగ భరత్ రెడ్డి, యాచమనేని శ్రీనివాసరావు,అంబల్ల భూమరెడ్డి కోల రాజు ఎనుగంటి రాజు పటేల్,జీవన్ రెడ్డి, సూర విజయ్, సుద్దాల నరసయ్య అంబల్ల వంశీధర్ రెడ్డి, ప్రతాపరెడ్డి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఘటన లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అసత్య ప్రచారం

**అసెంబ్లీ వీడియోలు విడుదల చేయాలని డిమాండ్**

**మున్సిపల్ చైర్మన్ మొలుగూ ప్రశాంత్ కుమార్**

**జమ్మికుంట, మార్చి29 ( ప్రజాజ్యోతి ):**



హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను మున్సిపల్ చైర్మన్ మొలుగూ ప్రశాంత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడిని రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ డివెర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. అసెంబ్లీలో రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ అంశంపై బీఆర్ఎస్ హౌస్ కమిటీ కోరగా, అసలు విషయాన్ని పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నది పూర్తిగా తప్పుడు ప్రచారమని పేర్కొన్నారు. అసెంబ్లీ వీడియోలను వెంటనే విడుదల చేసి నిజాన్ని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. దళితుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే నాయకుడిపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. దళితుల గౌరవం కోసం కౌశిక్ రెడ్డి పోరాటం కొనసాగుతుందని, ప్రజల మద్దతు ఆయనకు ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు.

## హనుమాన్ స్వాముల సేవలో త్రిశక్తి మాత కమిటీ సభ్యులులి:



**కోరుట్ల ప్రజా జ్యోతి మార్చి 29:**
కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయు హనుమాన్ స్వాములకు పుచ్చకాయతో పాటు చల్లటి నీరును అందిస్తున్నారు. అలాగే మరెన్నో సేవలకు ముందుంటామని వారు తెలియజేశారు. పాదయాత్ర స్వాములు వారి వద్ద ఆగి చల్లటి నీటిని సేవించి పుచ్చకాయ సేవించి సేద తీరుతున్నారు.

## ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించిన ఆలయ కమిటీ

**గొల్లపెల్లి మార్చి 29 ప్రజాజ్యోతి**



గొల్లపెల్లి సీతారాముల కల్యాణ ఉత్సవంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండి పోటీలు నిర్వహించడం జరిగింది కర్ణమామిడి గ్రామం వాళ్ళు మొదటి బహుమతి మిత్తన్ గౌడ్ఆలయ కమిటీ తరుపున అక్షరాలా ఇరవై వేయిల పదహారు– 20016 రూపాయలు గెలుచుకోవడం జరిగింది రెండవ బహుమతి చిల్వకోడూర్ గ్రామం శ్రీ తాళ్లగట్టు ఆంజనేయ స్వామి వారు ఆలయ కమిటీ తరుపున పదిహేను వేయిల పదహారు– 15016/ రూపాయలు మూడవ బహుమతి ముత్యాల స్వామి మల్లన్నపేట ఉప సర్పంచ్ గారు పదివేయిల పదహారు –10016/రూపాయలు జగదేవ్ పేట బచ్చల జ్ఞానవిక గారు గెలుచుకోవడం జరిగింది ఇందులో భాగంగా టిఫిన్స్ అలాగే కూల్ వాటర్ ఏర్పాటు చేయడం జరిగింది తదనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం గెలిసిన ఓడిన ఎవరు బాధ పడకండి అని మాట్లాడటం జరిగింది ఇందులో భాగంగా గొల్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అలాగే ఎడ్ల బండి నిర్వాహక కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొని ఎలాంటి ఆటు పోటులు జరగకుండ కార్యక్రమంని విజయవంతం చేయడం జరిగింది

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

## కరీంనగర్‌లో 3758 కేసుల పరిష్కారం







**కరీంనగర్ క్రైం,మార్చి 29,ప్రజాజ్యోతి:**

కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైంది.ఈ నెల 28న జరిగిన ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 3758 కేసులు పరిష్కరించి నట్లు పోలీసు కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి విశేష ఫలితాలు సాధించాయి.పరిష్కరించిన కేసుల్లో ఎంవీ యాక్ట్ డీడీ కేసులు 2791, ఈ–పెట్టి కేసులు 511, ఐపీసీ/బీఎన్ఎస్ కేసులు 427, ఎస్ఎల్ఎల్ కేసులు 29 ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజల సమయం, ఖర్చు కూడా ఆదా అవుతాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది, న్యాయవాదులు ఇతర శాఖల సమన్వయంతోనే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని సీపీ అభినందించారు.

# తెలుగుదేశం ఆవిర్భావంతోనే వెలుగు బీజం టీడీపీ తోనే బహుజన రాజ్యం

## అడహాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్

**శంకరపట్నం: వార్చి 29 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో,ఈరోజు,మానకొండూరు నియోజకవర్గం, అడహాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ అద్వర్యంలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమ్ లో భగంగా మోరే ప్రభాకర్, దాసరపు సాగర్ ,లు జెండా అవిస్కరణ చేసి,అనంతరం కేక్ కట్ చెయాడం జరిగింది.అనంతరం మోరే ప్రభాకర్ మట్లడుతు.ఎన్టీఆర్, చంద్రబాబులతోనే రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రగతి ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముందుకు సాగుతాం. తెలుగుదేశం ఆవిర్భావంతోనే వెలుగు బీజం పడిందని, 1982లో 43 ఏళ్ల క్రితం ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీకి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మహానీయుల ఆశయాలు దశాబ్దాలు గడుస్తున్నా నెరవేరకపోవడంతో ఆ బాధ్యతను తన భుజాన వేసుకొని రెండు



రాష్ట్రాల ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. సంపద అందరికీ అందాలీ. ఏ ఒక్కరూ అలమటించకూడదు.. అన్న ఉద్దేశంతో వస్తూనే రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదల ఆకలి తీర్చారని గుర్తు చేశారు. తెలంగాణలో ఉన్న పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పటిదాకా ఉన్న పట్వారి, పటేల్ వ్యవస్థలను శాశ్వతంగా నిర్మూలించి మండల వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. ఆయన హయాంలో వెనకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడము జరిగిందన్నారూ

ఈ కార్యక్రమం లో మండలం,గ్రామ నాయకులు, బైరి తిరుపతి, షబీర్,కదిరే కొమురయ్య, వీరమల్లు, సముద్రాల సంపత్,టీడీపీ అభిమానులుపాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రమశిక్షణ, నైపుణ్యం ఎంతో అవసరం

## హెచ్‌ఎం మల్లన్నను అభినందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

## అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్

**ధర్మారం,మార్చి,29(ప్రజా జ్యోతి న్యూస్):**

విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల తర్వాత గురువులకు మాత్రమే వారి భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఉందని అధికారులు,ప్రజాప్రతినిధులు అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీర్ మహమ్మద్ షేక్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో శనివారం రాత్రి ఎంతో వైభవంగా జరిగిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక ప్రణాళికతో జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ విద్యార్థిలో భాషా, గణిత సామర్థ్యలను పెంపొందించి విద్యార్థులను చాంపియన్స్ గా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారన్నారు. పత్తిపాక పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ఈ పాఠశాల విద్యార్థుల్లో రెండవతరగతి చదువుతున్న ఎదుల్ల అధ్యంత్ ఇటీవల మండల స్థాయి జూనియర్ విభాగంలో ఇంగ్లీష్ రీడింగ్ ఛాంపియన్ గా విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావటం అభినందనీయమన్నారు. అలాగే మండల స్థాయి స్పోర్ట్స్ పోటీలో ఎదుల్ల ప్రజ్వల్ మండల స్థాయిలో ఎంపికై జిల్లా స్థాయికి వెళ్ళటం ఈ పాఠశాల ఉపాధ్యాయుల ప్రతిభకు నిదర్శనమన్నారు. అలాగే ఈ విద్యాసంవతర్సరంలో విద్యార్థుల సంఖ్యను 42 నుండి 97 కు పెంచుటకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్నను వీరికి సహకరించిన ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునిల్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రేమ్ సాగర్, యువశక్తి యూత్ సభ్యులను, ప్రభుత్వ పాఠశాలలపై




నమ్మకంతో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులను అభినందించారు.అలాగే గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు వచ్చే విద్యాసంవత్సరం గ్రామంలోని ప్రతీ ఒక్క విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి పత్తిపాక గ్రామం ఆదర్శంగా నిలచేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.అలాగే మండల మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం అద్భుత రీతిలోఉందన్నారు.దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు కావాల్సిన నోట్ బుక్స్, టై, బెల్ట్, ఐడెంటిటీ కార్డులు, షూలు, విద్యార్థుల ఫొటోలతో కూడిన క్యాలెండర్స్, హోమ్ వర్క్ నోట్ చేసుకునేందుకు డైరీలు, వివిధ సందర్భాలలో బహుమతుల అందజేత, స్కూల్ డే నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలకు దాదాపు లక్ష రూపాయలు విరాళాలు అందించటం చాలా గొప్ప విషయమన్నారు. ముందు ముందు ఇదే తరహాలో పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఈ సందర్బంగా విద్యార్థుల స్కిట్స్, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను మైమరపించాయి.ఈ సందర్బంగా వివిధపోటిల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు.పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న దాతలకు,గ్రామపంచాయితీ పాలకవర్గానికి,యువశక్తి యూత్ సభ్యులకు,వివిధ పాఠాశాలలనుండి వచ్చిన ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాలను శాలువా,మెమోంటోలతో సన్మానించుట జరిగింది.రీడింగ్ ఛాంపియన్స్ మరియు స్పోర్ట్స్ ఫోటీల్లో జిల్లా,మండల స్థాయిల్లో విజేతలుగా నిలిచిన ఎదుల్ల అధ్యంత్, ప్రజ్వల్, సమన్విత, గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించిన వడ్లూరి అక్షద, హనీస్ సుల్తానాలకు ప్రత్యేక బహుమతులు అందించారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమ నిర్వహణకు ముప్పై వేల రూపాయలు విరాళంగా అందించిన ఎక్జిలికా సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సి.యి.వొ జంగేటి కమల్ మనోహర్ రావు కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు ల మల్లేశం,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ఏలేటి పద్మ,ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారదా, సిరిపురం సునిల్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,బట్టు కుమారస్వామి, సి.సి.ఓ సురేష్,విద్యావాలంటీర్లు చెక్కపల్లి అరుణశ్రీ, పూసాల స్రవంతి, వార్డు మెంబర్లు ఎదుల్ల అంజయ్య, జిల్లాల కాంతారాజు, ఎల్మదాసరి అంజమ్మ,,రేచవేణి మహేష్,కర్నె నరేష్, కాంపెల్లి కొమురయ్య, గాజుల మునిందర్, నర్సింగాపూర్ సర్పంచ్ బంగుటపు కొమురయ్య,అంగన్వాడీ టీచర్లు వినోద, వరలక్ష్మి,మాజీ సర్పంచ్ బద్దం సుజాత, నాయకులు, దాతలు ఆకుల రాజేందర్, నోముల వెంకట్ రెడ్డి,బద్దం నరసింహ రెడ్డి,బద్దం రవీందర్ రెడ్డి,గూడూరి లక్ష్మణ్,ఎదుల్ల వి. వొ.లు ఎదుల్ల శ్యామల, కోల మమత యువ శక్తి యూత్ సభ్యులు రెచవ...